తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ సంపుటి : 2 సంచిక : 229 శనివారం 15- 02 - 2025 పేజీలు : 08 వెల : 5
www.telanganamuchatlu.in



విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
9493669669, 9391230209


# అమెరికా-భారత్ బంధం

## మరింత బలోపేతం కావాలి.



అమెరికాలోని వైట్ హౌస్‌లో ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భారత ప్రధాని మోదీ భేటి అయ్యారు. యూఎస్ ప్రెసిడెంట్‌గా ట్రంప్ రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయనతో మోదీ సమావేశం కావడం ఇదే తొలిసారి. ఈ భేటీలో ప్రధాని మోదీతో పాటు విదేశాంగమంత్రి జైశంకర్, %చీూా% అజిత్ దోవల్ పాల్గొన్నారు. వలసలు, వాణిజ్యం, సుంకాలే ప్రధాన అజెండాగా ఇరు దేశాల నేతలు చర్చించారు. ఇరువురు ద్వైపాక్షిక సంబంధాలు, ఇరుదేశాల వ్యూహాత్మక అంశాలపైనా దృష్టి సారించారు. ఈ సందర్భంగా అమెరికా-భారత్ కలిసి ఉండటం చాలా ముఖ్యమన్నారు ట్రంప్. అలాగే పలు విషయాలపై పరస్పరం అంగీకారం తెలిపాయి ఇరు దేశాలు.

మరోవైపు అమెరికాలో అక్రమ వలసదారులపై ప్రధాని మోదీ కీలక ప్రకటన చేశారు. అమెరికాలో భారత పౌరులు అక్రమంగా ఎవరున్నా వెనక్కి తీసుకుంటామన్నారు. పేద ప్రజలను మభ్యపెట్టి కొందరు.. హ్యూమన్ ట్రాఫికింగ్‌కు పాల్పడుతున్నారు. ఈ ఎకోసిస్టమ్ మొత్తాన్ని 2లో

# సహకార సంఘాల పదవీ కాలం


## పొడిగించిన సర్కార్



హైదరాబాద్, ఫిబ్రవరి 14: తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) పాలక వర్గ గడువును పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని మొత్తం 904 సహకార సంఘాలు కాలపరిమితితోపాటు 9 డీసీసీబీ చైర్మన్ల పదవి కాలాన్నీ మరో ఆరు నెలలు పొడిగిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.పాలక వర్గ పదవీ కాలానికి 6 నెలల ముందే ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతోంది. కానీ ఫిబ్రవరి 15వ తేదీ సమీపానికి వచ్చినా.. ఇంత వరకు రాష్ట్ర సహకార సంఘాల రిజిస్ట్రార్ నుంచి ఎటువంటి ప్రకటన వెలువడలేదు. దీంతో సహకార సంఘాల కాలపరిమితిని మరో ఆరు నెలలు పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

మరోవైపు ఫిబ్రవరి 11వ తేదీన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలక వర్గాల పదవి కాలం పొడిగించాలంటూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును డీసీసీబీ చైర్మన్లు కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ఫిబ్రవరి 15వ తేదీతో తమ పదవి కాలం ముగియనుండగా.. ఇంత వరకు సహకార సంఘాల రిజిస్ట్రార్ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు.

## బ్యాంకర్లకు మంత్రి తుమ్మల చురకలు..



హైదరాబాద్, ఫిబ్రవరి 14: తీసుకున్న రుణం చెల్లించలేదనే ఒకే ఒక్క కారణంగా సామాన్య రైతుల పట్ల బ్యాంకర్లు వ్యవహరిస్తున్న తీరుపై తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోడకండ మండలం రైతు ఇంటి గేటు తీసుకెళ్లిన బ్యాంకర్ల తీరును ఆయన తప్పు పట్టారు. శుక్రవారం హైదారబాద్‌లో నాబార్డ్ స్టేట్ క్రెడిట్ సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు తుమ్మల నాగేశ్వరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమం వేదికగా నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్‌ను మంత్రులు ఆవిష్కరించారు.

## వచ్చేది డబుల్ ఇంజన్ సర్కారే



సంగారెడ్డి, ఫిబ్రవరి 14: తెలంగాణ మొత్తం కల్వకుంట్ల కుటుంబం చుట్టూ తిరిగేలా పదేళ్లు పరిపాలన చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా పూర్తిగా వైఫల్యం అయిందని విమర్శించారు. పదేళ్ళలో బీఆర్ఎస్ పై వ్యతిరేకత వస్తే కాంగ్రెస్ పార్టీపై పది నెలల్లోనే వ్యతిరేకత పెరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. "రాష్ట్రంలో మార్పు రాలేదు... మారింది సీఎం, పార్టీ జెండా మాత్రమే.. పరిపాలన 2లో

## గుమ్మడిదలను మరో లగచర్ల చేయొద్దు..



సంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 14: రాష్ట్ర ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు మరోసారి ఫైర్ అయ్యారు. గుమ్మడిదలను మరో లగచర్ల చేయవద్దని అన్నారు. శుక్రవారం గుమ్మడిదలలో జీహెచ్ఎంసీ డంప్‌యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గత కొన్ని రోజులుగా స్థానికులు చేస్తున్న ఆందోళనకు మాజీ మంత్రి మద్దతు తెలుపుతూ.. సంఘీభావంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డంపింగ్ యార్డు తెచ్చి మా నెత్తిన వేయకండి అంటే మొండిగా వ్యవహరిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అంటూ మండిపడ్డారు. పర్యావరణం దెబ్బతింటదని, నర్సాపుర్ చెరువు కలుషితం అవుతుందని.. ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటాయనే వద్దు అంటే పట్టించుకోవడం లేదన్నారు.

# బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై

## సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు..



హైదారాబాద్: తెలుగు రాష్ట్రాల్లో ఉన్న అగ్ర రాజకీయ నేతలంతా యూత్ కాంగ్రెస్ నుంచే వచ్చారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు , తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ సైతం యూత్ కాంగ్రెస్ నుంచి వచ్చిన వారేనని రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ యువజన కాంగ్రెస్ కొత్త అధ్యక్షుడిగా జక్కిడి శివచరణ్ ఎన్నికైన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా హైదరాబాద్ గాంధీ భవన్‌లో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో శివచరణ్ బాధ్యతలు స్వీకరించారుహనుమంతరావు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు చంద్రబాబు, కేసీఆర్ యూత్ కాంగ్రెస్‌లో పని చేశారని ముఖ్యమంత్రి రేవంత్ గుర్తు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా అక్కడ్నుంచే వచ్చారని పేర్కొన్నారు. రాజకీయాలకు యూత్ కాంగ్రెస్ అనేది మొదటిమెట్టని ఆయన చెప్పుకొచ్చారు. పదవులు వచ్చినా, రాకపోయినా కాంగ్రెస్ శ్రేణులు మాత్రం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూనే 2లో ఉండాలని సూచించారు.

# యూఎస్‌లో మరో రెండు

## భారతీయ రాయబార కార్యాలయాలు:





అమెరికాలో మరో రెండు నగరాల్లో భారత రాయబార కార్యాలయాలు ఏర్పాటు చేయనున్నట్లు భారత ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఈ రాయబార కేంద్రాలు లాస్ ఏంజిల్స్, బోస్టన్ నగరాల్లో ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మోడీ అమెరికా పర్యటన సందర్భంగా ఈ విషయాన్ని ప్రకటించారు.ఇది అంతర్జాతీయ సమస్యఈ సందర్భంగా అక్రమ వలసలపై మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది అంతర్జాతీయ సమస్య అని, అక్రమ వలసదారులకు దేశంలో ఉండే హక్కు లేదన్న మోదీ వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, అక్రమ వలసదారులను భారతదేశానికి పంపించే కార్యక్రమం అమెరికా చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మరో రెండు విమానాలు భారత్‌కు రానున్నట్లు సమాచారం. ఫిబ్రవరి 15న వచ్చే విమానంలో 170 నుంచి 180 మంది, ఆ తర్వాత మరొక విమానంలో మరి కొంత మందిని తీసుకువచ్చే అవకాశం ఉందని సమాచారం. అక్రమ వలసదారులను పంపించే కార్యక్రమంలో భాగంగా అమెరికా చేపడుతోన్న డిపోర్టేషన్ ప్రక్రియలో 104 మంది భారతీయులను ఈనెల 5న భారత్‌కు తీసుకువచ్చారు. దీనిపై భారత విదేశాంగశాఖ స్పందించింది. అమెరికా బహిష్కరణ తుది జాబితాలో మరో 487 మంది భారతీయులు ఉన్నట్లు తమ వద్ద సమాచారం ఉందని వెల్లడించింది. ఇది కొత్తేమి కాదు.. అయితే భారతీయులను స్వదేశానికి పంపించే ప్రక్రియ కొత్తదేమీ కాదని భారత ప్రభుత్వం ఇప్పటికే వెల్లడించింది. గడిచిన 15 ఏళ్లలో 15,756 మంది భారతీయులను వెనక్కి పంపించినట్లు తెలిపింది. 2009లో ఈ సంఖ్య 734గా ఉండగా.. 2019లో గరిష్ఠంగా 2042 మందిని తిరిగి పంపించిందని పేర్కొంది.

## తలసాని షాకింగ్ కామెంట్స్

హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మార్పు ప్రచారంపై మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పందించారు. ఇప్పటికే పార్టీ మారిన వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని అన్నారు. 2లో

## కొత్త సీఈసీ ఎంపికకు కసరత్తు.




న్యూఢిల్లీ: ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఈనెల 18న రిటైర్ అవుతుడటంతో కొత్త సీఈసీ ఎంపిక ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కానుంది. ఈనెల 17న సెలక్షన్ కమిటీ సమావేశమయ్యే అవకాశం ఉంది. ఈ కమిటీలో ప్రధాన మంత్రి 2లో

## తెలంగాణ కాంగ్రెస్ కొత్త ఇన్‌ఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్.



కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్ నియమితులయ్యారు. దీపాదాస్ మున్షీ స్థానంలో మీనాక్షి నటరాజన్‌ను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ ఉత్తర్వులు జారీ చేసింది.. ఈ మేరకు కేసీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. 2లో

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
ఎడిటర్: బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక
శనివారం 15-02- 2024


# అమెరికా-భారత్ బంధం మరింత బలోపేతం కావాలి.

నాశనం చేయాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. అమెరికా దీనికి సహకరిస్తుందని అనుకుంటున్నానంటూ ఆశాభావం వ్యక్తం చేశారు ప్రధాని మోదీ. అమెరికాకి ఆయిల్, గ్యాస్ వనరులు పుష్కలంగా ఉన్నాయ్.. అవి భారత్‌కి కావాలి. నా ఫ్రెండ్ మోదీని కలుసుకోవడం గౌరవంగా భావిస్తున్నానని ట్రంప్ అన్నారు. అటు భారత్‌తో స్నేహబంధం కొనసాగుతుందని, కలిసి ముందుకెళ్తామని చెప్పారు. ఇక అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఘనవిజయం సాధించినందుకు ట్రంప్‌కు అభినందనలు తెలిపారు ప్రధాని మోదీ. ఆయన అమెరికా-భారత్ బంధం మరింత బలోపేతం కావాలని కోరుకున్నారు. ఇరుదేశాలు కలిసి మరింత ఎత్తుకు ఎదగాలన్నదే తన ఆశ అని అన్నారు. యుద్ధం ఆపాలని పుతిన్‌తో గంటన్నర మాట్లాడానన్నారు ట్రంప్. దీనికి బదులుగా భారత్ ఎప్పుడూ శాంతి వైపే ఉంటుందన్నారు ప్రధాని మోదీ. శాంతి కోసం తీసుకునే చర్యలకు భారత్ మద్దతు ఎప్పుడూ లభిస్తుందన్నారు.

ఇదిలా ఉండగా.. ప్రధాని మోదీతో జరిగిన మీటింగ్‌లోనే టారిఫ్‌లపై కీలక వ్యాఖ్యలు చేశారు ట్రంప్. భారత్‌తో వాణిజ్యం చాలా కష్టంగా మారింది. తమ వస్తువులపై భారత్ భారీగా సుంకాలు విధిస్తోందని.. తాము కూడా సుంకాలు విధిస్తామన్నారు. అలాగే భారత్‌కు క్రిమినల్స్‌ను అప్పగిస్తామన్నారు డొనాల్డ్ ట్రంప్. నవంబర్ 28 ఉగ్రదాడి సూత్రధారిని అప్పగిస్తున్నాం. ఇంకా క్రిమినల్స్‌ను సైతం అప్పగిస్తామన్నారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.

# బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు..

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..”తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. పేదల ఆత్మగౌరవం కోసం ఇళ్లు కట్టిస్తున్నాం. డబుల్ బెడ్‌రూమ్ పేరుతో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను మోసం చేశారు. ఆయన మోసం చేశారు కాబట్టే ప్రజలు మనకు అధికారం ఇచ్చారు. స్థానిక సంస్థల్లో యూత్ కాంగ్రెస్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. పార్టీ కోసం పనిచేసే వారికే పదవులు ఇస్తాం. ఫ్లెక్సీలు కట్టి దండాలు పెట్టేవారికి పదవులు రావు. ఢిల్లీ నుంచి కాదు.. గల్లీ నుంచి వచ్చిన వారికే పదవులు ఇస్తాం. దేశంలోనే ఎవరూ చేయనంత రుణమాఫీ తెలంగాణ రైతాంగానికి చేశాం. భూమి లేని వారికీ రూ.12 వేలు ఇస్తున్నాం. 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసి చూపించాం. ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. ప్రభుత్వ సంక్షేమ పథకాలను యూత్ కాంగ్రెస్ నేతలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఎన్నికల్లో డబ్బుతో ఎవరూ గెలవలేరు. మేము ప్రజాభిమానంతో గెలిచాం. డబ్బులే గెలిపిస్తాయంటే కేసీఆర్‌కు 100 సీట్లు వచ్చి ఉండేవి. కొడితే గట్టిగా కొడతామని కేసీఆర్ అంటున్నారు. కేసీఆర్‌ను కొట్టాలంటే కేటీఆర్, కవిత, హరీశ్‌నే కొట్టాలి. కేసీఆర్‌ను కేటీఆర్ ఓడించారు, కేజ్రీవాల్‌ను కవిత ఓడించింది. కల్వకుంట్ల కుటుంబం అవినీతి చూసే ప్రజలు బుద్ధి చెప్పారు. దేశంలో కులగణన చేసిన ఏకైక ప్రభుత్వం మాది.కులగణన, ఎస్సీ వర్గీకరణపై పక్కాగా చేసిన మా లెక్కను తప్పంటారా. కేసీఆర్ ఒక్క రోజే సర్వే చేసి కాకిలెక్కలు చూపించారు. చెట్ల మీద విస్తరాకులు కుట్టినట్టుగా గతంలో సర్వే చేశారు. తెలంగాణలో జీవించే హక్కు కేసీఆర్‌కు లేదు. గ్యాంబ్లర్స్ అంతా బీఆర్ఎస్‌లోనే ఉన్నారు. కులాల లెక్కలు ఎప్పటికీ తేలకూడదనే ఆ పార్టీ నేతలు పన్నాగం పన్నుతున్నారు. కేసీఆర్ లాంటి వాళ్లు తెలిసి, బలిసి సర్వేలో పాల్గొనలేదు. జనాభా లేకపోయినా రావులంతా పదవులు పంచుకున్నారు. బీసీలు ఆ లెక్కలు అడుగుతారనే అడ్డుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన నా కోసం కాదు.. క్రమశిక్షణ కలిగిన సీఎంగా కులగణన చేయిచాం. దొంగ లెక్కలు చెప్పాలనుకుంటే మా కులాన్ని ఎక్కువ చూపించేవాళ్లం. బీసీ కులగణనకు రెండో విడత కూడా అవకాశం ఇచ్చాం. పధాని నరేంద్ర మోదీ బీసీ కాదు.. లీగల్లీ కన్వర్టెడ్ బీసీ. 2002 వరకు మోదీది ఉన్నత వర్గమే. ఆయన గుజరాత్ సీఎం అయ్యాక తన కులాన్ని బీసీల్లో కలిపారు. అన్నీ తెలుసుకునే మోదీ కులం గురించి మాట్లాడుతున్నా. కులగణన సర్వేలో పాల్గొనని కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును సామాజిక బహిష్కరణ చేయాలని తీర్మానం చేశాం. లెక్కల్లో పాల్గొనాలని కేసీఆర్, కేటీఆర్ ఇళ్ల ముందు డప్పు కొట్టండి” అని అన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ కొత్త ఇన్‌ఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్..


రాహుల్‌గాంధీ టీమ్‌లో కీలకంగా ఉన్న మీనాక్షి నటరాజన్ .. తెలంగాణ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. మధ్యప్రదేశ్‌కు చెందిన మీనాక్షి నటరాజన్.. కాంగ్రెస్ పార్టీలో కింది స్థాయి నుంచి పని చేస్తూ వచ్చారు. ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ వింగ్ లలో అలాగే.. %సూ×జజ%లో కీలక బాధ్యతల్లో పనిచేశారు. 2009 ఎన్నికల్లో మధ్యప్రదేశ్‌లోని మంద్‌సౌర్ నుంచి పోటీ చేసి ఆమె విజయం సాధించారు. అయితే తర్వాత రెండు సార్లు ఓడిపోయారు. మీనాక్షి నటరాజన్ రాహుల్ గాంధీ టీమ్ సభ్యురాలిగా గుర్తింపు పొందారు.కాగా.. గతకొంత కాలం నుంచి తెలంగాణ కాంగ్రెస్ కొత్త ఇంఛార్జి మార్పు ఖాయమంటూ ఆ పార్టీ వర్గాలు పేర్కొంటూ వచ్చాయి.. అయితే.. దీపాదాస్ మున్షీ కేరళ, తెలంగాణ రెండు రాష్ట్రాలకు ఇన్‌ఛార్జ్‌గా ఉన్నారు. ఈ క్రమంలో తెలంగాణను పట్టించుకోవట్లేదన్న ఆరోపణలున్నాయి. సీనియర్లు కలవకుండా, ఫోన్ లిఫ్ట్ చేయకుండా అవమానిస్తున్నారన్న చర్చ పార్టీలో నడుస్తూ వచ్చింది.. దీపాదాస్ మున్షీ తీరుతో పార్టీకి నష్టం జరుగుతుందని.. వెంటనే ఆమెను మార్చాలని తెలంగాణ నేతలు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాయి.. ఈ క్రమంలోనే.. ఆమెను కేరళకు పరిమితం చేసి, కొత్త వారికి అవకాశం ఇవ్వడం పార్టీ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతుంది.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకం

## వెల్టూర్ గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు
## అన్ని గ్రామాలలో ప్రజల స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి
## పెద్దమందడి ఎస్సై యుగంధర్ రెడ్డి



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
నేరాల నియంత్రణకు, నేర పరిశోధనకు సీసీ కెమెరాల పాత్ర కీలకమని పెద్దమందడి మండలం ఎస్సై యుగంధర్ రెడ్డి అన్నారు. పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలో తరచుగా దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో సీసీ కెమెరాల పైన ఎస్సై యుగంధర్ రెడ్డి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఎస్సై యుగంధర్ రెడ్డి సూచన మేరకు గ్రామంలోని వ్యాపారస్తులు, గ్రామ పెద్దల సహకారంతో గ్రామంలో గురువారం సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ ... సీసీ కెమెరాల ఏర్పాటు చేయడంవల్ల దొంగతనాలను అరికట్టడం, రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించడం, సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. గ్రామస్తులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామంలోని ప్రధాన రహదారులు, బస్టాండ్ చౌరస్తాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చు అని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో దాతలు, యువకులు, గ్రామ పెద్దల సహకారంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వెల్టూరు గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించిన వ్యాపారస్తులను, దాతలను ,గ్రామ పెద్దలను, యువకులను ఎస్సై అభినందించారు.



# వచ్చేది డబుల్ ఇంజన్ సర్కారే

మాత్రం అలానే ఉంది” అని అన్నారు. బీజేపీ మాత్రమే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. బీజేపీ అభ్యర్థులు గెలిస్తే ప్రశ్నించే గొంతుకగా శాసనమండలిలో ఉంటారన్నారు. బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిని నిర్వీర్యం చేసిందని వ్యాఖ్యలు చేశారు. అసలు శాసనమండలి ఉందా లేదా అన్న అనుమానం కలిగేటట్టు బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు.

# కొత్త సీఈసీ ఎంపికకు కసరత్తు.

నరేంద్ర మోదీ, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, లోక్‌సభలో విపక్ష నేత హోదాలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఉన్నారు. సీఈసీ, ఈసీ ఎంపికకు సంబంధించిన కొత్త చట్టానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టడానికి ఒకరోజు ముందు సీఈసీ ఎంపిక ప్రక్రియ ప్రారంభమవుతుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. సీఈసీగా 2022 మేలో రాజీవ్ కుమార్ నియమితులయ్యారు. గత ఏప్రిల్-జూన్‌లో జరిగిన కీలకమైన లోక్‌సభ ఎన్నికలు, దశాబ్దం తరువాత జమ్మూకశ్మీర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ఆయన ఆధ్వర్యంలోనే జరిగాయి. 2022లో రాష్ట్రపతి ఎన్నికల నిర్వహణ, కర్ణాటక, తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలను సైతం నిర్వహించారు. చివరిసారిగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను ఇటీవల నిర్వహించారు.రాజీవ్ కుమార్ తన పదవీకాలంలో ప్రతిపక్షాల నుంచి.. ప్రధానంగా కాంగ్రెస్ నుంచి ఫిర్యాదులు ఎదుర్కొన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల విషయంలో బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని విపక్షాలు ఆరోపించాయి. ఈవీఎంల వినియోగాన్ని నిలదీశాయి. లైవ్ ఓటింగ్ ట్రెండ్స్ పబ్లిష్ చేయడంలో ఈసీ తీవ్ర జాప్యం చేసిందంటూ హర్యానా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. ఎలక్షన్ కమిషన్ పూర్తిగా బీజేపీకి లొంగిపోయిందని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు ముందు ఆప్ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ ఆరోపణలను సీఈసీ స్వయంగా తిప్పికొట్టారు. ఈవీఎంలను ఎవరూ హ్యాక్ చేయలేరని, ఈసీ నిష్పాక్షికతను ఎవరూ వేలెత్తిచూపలేరని అన్నారు. రాజీవ్ కుమార్ ఇటీవల తన రిటైర్మెంట్ ప్లాన్స్ వివరిస్తూ, పదవి విరమణ అనంతరం హిమాలయాలకు వెళ్లి కొన్ని నెలలు అక్కడే ఉంటానని చెప్పారు. ఏకాంతం, స్వీయ అధ్యయనం కోసం తనకు కొంత సమయం కావాలని, ఇందుకోసం దూరంగా వెళ్తానని, అనవసర అంశాల నుంచి పూర్తి విముక్తి పొందుతానని చెప్పారు.

# తలసాని షాకింగ్ కామెంట్స్

అప్పటి పరిస్థితులను బట్టి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారారని చెప్పారు. ప్రస్తుతం బీఆర్ఎస్ కేడర్ చాలా హుషారుగా ఉందని చెప్పుకొచ్చారు. ఇవాళ(శుక్రవారం) తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. కులగణన సర్వే చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. కుట్ర పూరితంగా కులగణన సర్వే చేశారని ఆరోపించారు. హైదరాబాద్‌తో సహా.. గ్రామాల్లో కూడా సర్వే సక్రమంగా జరుగలేదని చెప్పుకొచ్చారు. 60లక్షల మంది ఎక్కడకు పోయారో రేవంత్ ప్రభుత్వం చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన లెక్కలు చూస్తే కూడా...మిగితా వాళ్లు ఎక్కడకు పోయారనేది క్లారిటీ లేదని అన్నారు. కులగణనపై చట్టం చేయాలని డిమాండ్ చేశారు. తీర్మానం చేసి కేంద్రానికి పంపితే లాభం లేదని అన్నారు. జనాభా ప్రాతిపదికన ఫైనాన్స్ కమిషన్ నుంచి కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇస్తుందని తెలిపారు. 57శాతం బీసీ జనాభా ఉంటుందని.. ముస్లింల లెక్క తేలకుండా హడావుడిగా స్థానిక సంస్థల ఎన్నికలకు పోవద్దని చెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవాలని.. కానీ తమ మీద పడి ఏడవడం ఏంటి..? అని తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు.

# బూదాల మనోజ్ పై దాడి చేసిన నిందుతులను అరెస్ట్ చేసిన పోలీసులు

## -వైరా ఏసీపీ రెహమాన్



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
బూదాల మనోజ్ పై దాడి చేసిన నిందుతులను అరెస్ట్ చేసి విచారిస్తునట్లు వైరా ఏసీపీ రహెమాన్ తెలిపారు.
నాగులవంచలోని పెట్రోల్ బంక్ లో జరిగిన ఘర్షణకు సంబంధించిన కేసు విచారణలో భాగంగా ఫిబ్రవరి 11 న చింతకాని పోలీస్ స్టేషన్ కు వచ్చిన తనపై అక్కడే ఉన్న గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన ఉమ్మినేని రమేష్, చింతకానికి చెందిన లగడపాటి సాయిలను అనే వ్యక్తులు స్టేషన్ ఆవరణలోనే దాడి చేశారని బోనకల్ గ్రామానికి చెందిన బూదాల మనోజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉమ్మినేని రమేష్, చింతకానికి చెందిన లగడపాటి సాయి అనే ఇద్దరు నిందుతులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేశారని పెర్కొన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం చింతకాని పోలీసులు నిందుతులను అరెస్ట్ చేశారని వివరించారు. ఈవిషయమై ఏలాంటి ఆరోపణలకు తావు లేకుండా పూర్తి నిష్పక్షపాతంగా విచారణ కొనసాగుతుందని అన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఇలాంటి అనైతిక కార్యకలాపాలకు,చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని,.. చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ హెచ్చరించారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ఎడిటర్: పొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# మీసేవ, ఆధార్ కేంద్రాల్లో అధిక వసూలు చేస్తే చర్యలు తప్పవు

## ఈడిఎం విజయ్ కుమార్ గౌడ్




**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
మీసేవ కేంద్రాల్లో నిర్ణీత రుసుము కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తప్పవని ఈడియం విజయ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పలు మీ సేవ కేంద్రాలను, ఆధార్ సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. మీ సేవ కేంద్రాల్లో నూతన రేషన్ కార్డులు నమోదు, పేర్ల నమోదు ప్రక్రియను పరిశీలించారు. మీ సేవ కేంద్రాల్లో, ఆధార్ సెంటర్లలో సర్వీస్ ఛార్జీలు నిర్ణీత రుసుము కంటే ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు సైతం రసీదులో ఉన్న నిర్ణీత రుసుమును మాత్రమే చెల్లించాలని సూచించారు, ఎక్కువ మొత్తంలో నిర్వాహకులు డిమాండ్ చేస్తే పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు

# జాతర సందర్భంగా రెండు రోజులు ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటించాలి

**-అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి**



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
రాష్ట్రంలో మేడారం జాతర తర్వాత అతిపెద్ద జాతర సూర్యాపేట జిల్లా కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో గల దురాజ్ ప ల్లి గ్రామంలో జరుగు గొల్లగట్టు లింగమంతుల జాతర ను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించి రెండు రోజుల ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటించాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో జరిగిన మండల యాదవ సంఘం సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గొల్ల గట్టు లింగమంతుల జాతర అతి పురాతనమైనదని, దాదాపు 1,000 సంవత్సరాలకు పైగా జాతర నడుస్తున్నట్లు, నాటి కళ్యాణి చాళుక్యులు 11 వ శతాబ్దంలో గిరి దుర్గం పైన జాతర ప్రారంభించినట్లు శాసనాల ద్వారా తెలుస్తుందని, శివుడిని లింగమంతుల స్వామి గాను, చౌడమ్మ ను శక్తి రూపిణి గా భావించి ఉంద్ర కొండపై రెండు గుడులను కట్టి జంతుబలి తో నైవేద్యం చేస్తూ జాతర ప్రారంభించబడుతుంది. ఈ జాతర కార్యక్రమానికి యాదవులు కురుమలే కాకుండా నాలుగు ఐదు రాష్ట్రాల నుండి అనేక సంస్కృతుల సాంప్రదాయాలను అనుసరించి దాదాపు 70 లక్షల మంది కి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. అన్ని ఏర్పాట్లు మొదటి నుంచి భారీ ఎత్తున చేపట్టారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన ఈ జాతర రాష్ట్ర పండుగగా గుర్తింపు నోచుకోకపోవడం దురదృష్టకరమని, ఈ విషయమై ప్రతి అధికారిని ప్రజాప్రతినిధుల్ని కోరడం విజ్ఞప్తి చేయడం జరిగిందని, ఈ పండుగను కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రకటించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎప్పుడూ లేదు ఈ విధంగా యాదవులు బ్రహ్మాండంగా జరిపేసదర్ పండుగను, ప్రభుత్వం అధికారికంగా జరిపించడం సంతోషదాయకమని, అదేవిధంగా గొల్లగట్టు లింగమంతుల జాతర మాఘమాసపు పౌర్ణమి నుండి ఐదు రోజులు పాటు జరుగుతుందని, రెండు రోజులు ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేకల మల్లికార్జునరావు జాల శ్రీను యాదవ్ జక్కుల బ్రహ్మయ్య సత్తి చిట్టిబాబు కేత బోయిన రాంబాబు మేకల అశోక్ , చిన్న పోయిన సత్యం చిన్నబోయిన కృష్ణ కానబోయిన బిక్షం, కానబోయిన వెంకట రాములు అల్లిక బక్కయ్య, సత్తి వీరబాబు మంద నాగేశ్వరరావు చింతల వెంకయ్య ఎర్రగడ్డ రామచంద్రయ్య మేకల మహేష్,లాల్ కృష్ణ మలాదివెంకన్న మల్లాది లింగన్న తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అవినీతి.

**తక్షణమే సోసైటీ చైర్మన్ సస్పెండ్ చేయాలి.**
**టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్.**



**మెదక్ ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:**
టేక్మాల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరిగిన అవినీతిపై ఉన్నతాధికారుల విచారణలో ? 21,34,933 రూపాయల అవినీతి జరిగినట్లు తేలడంతో దీనికి బాధ్యులైన ప్రాథమిక వ్యవసాయ సొసైటీ చైర్మన్ యశ్వంత్ రెడ్డి, సీఈఓ వేణుగోపాల్ తక్షణమే రాజీనామా చేసి కాజేసిన సొమ్మును మిత్తితో సహా సహకార సంఘానికి చెల్లించాలని టేక్మాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం టేక్మాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు. ఆరుగాలం కష్టపడి సంపాదించిన రైతుల సొమ్మును అభివృద్ధి పేరుతో దోచుకున్నారన్నారు, అవినీతి జరిగినట్లు రుజువైన పక్షంలో ముక్కు నేలకు రాస్తానని గతంలో చైర్మన్ చేసిన సవాలకు కట్టుబడి ఉండాలని, ముక్కు నేలకు రాసి రైతులకు క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ నాయకులు మాన్ కిషన్ యూసఫ్ సొసైటీ డైరెక్టర్లు పాపయ్య, నరసింహారెడ్డి, సత్యం, శ్రీరాములు, నరేందర్, మంగమ్మ, కిష్టయ్య, లక్ష్మీ, మల్లేశం, కాంగ్రెస్ నాయకులు మజార్, కిషోర్, శ్రీధర్ చారి, భూమ్ రెడ్డి, అశోక్ రెడ్డి, విద్యాసాగర్, రాజేష్ గౌడ్, శివ గౌడ్, సాయి శేషు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకం



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
బంజారా గిరిజన సమాజానికి ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. నేడు ఆ మహనీయుడి జయంతి సందర్భంగా సేవాలాల్ ను స్మరించుకుంటూ శుక్రవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. సేవాలాల్ మహారాజ్ సమాజ సేవకు, సామాజిక సమానత్వానికి చేసిన కృషి ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని కొనియాడారు. బంజారా తెగల అభివృద్ధి, హక్కుల పరిరక్షణ కోసం ఆయన పాటు పడటం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. బంజారా సమాజం ఐక్యంగా ఉంటూ, విద్యా, ఉపాధి రంగాల్లో మరింత పురోగమించాలని నామ ఆకాంక్షించారు. సేవాలాల్ మహారాజ్ బోధనలు నేటి తరానికి దిశానిర్దేశం చేస్తాయని నామ తెలిపారు. సేవాలాల్ మహారాజ్ తన జీవితాన్ని తండాల్లోని మూఢనమ్మకాలను, సామాజిక అన్యాయాలను ఎదిరించి, నిరక్షరాస్యతను తగ్గించేందుకు, ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు ఉద్యమంలా కృషి చేశారు. సేవే తన లక్ష్యంగా, సత్యం, సమానత్వం తన ఆయుధాలుగా నమ్మి, కేవలం మాటల్లో కాకుండా ప్రతి కార్యాన్ని ఆచరణలో పెట్టి, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని నామ వెల్లడించారు.

# జలమండలి మేనేజర్ సాయి కిరణ్ గౌడ్ ని సన్మానించిన ఎంపీ ఈటెల రాజేందర్

**తెలంగాణ ముచ్చట్లు :** దమ్మాయిగూడ సెక్టర్ జలమండలి మేనేజర్ సాయికిరణ్ గౌడ్ ని మల్కాజిగిరి పార్లమెంటరీ సభ్యులు ఈటల రాజేందర్ పూలబోకే ఇచ్చి, శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ సకాలంలో ప్రజల ఫిర్యాదులకు స్పందిస్తూ స్థానిక జలమండలి సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తున్న సాయికిరణ్ గౌడ్ అధికారుల అందరికీ ఆదర్శం అని అభినందించారు. ప్రజా సమస్యలు తీర్చడంలో ప్రభుత్వ అధికారులు ముందుండాలని సూచించారు. ఈ సందర్భంగా జలమండలి మేనేజర్ సాయికిరణ్ గౌడ్ గారు మాట్లాడుతూ స్థానిక ఎంపీ శాలువా కప్పి సన్మానం చేయడం, ప్రశంసించడం సంతోషంగా ఉందని నాగారం సెక్షన్ కి సంబంధించి ఏమైనా నీటి సమస్యలు ఉంటే నాగారం సెక్షన్ ఆఫీసు లో ఫిర్యాదు చేయాలని వాటిని పరిష్కరించడానికి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయకురాలు , చర్లపల్లి డివిజన్ బిజెపి మహిళా నాయకురాలు డాక్టర్ దాత్రిక స్వప్న, మల్లాపూర్ డివిజన్ బిజెపి మహిళా నాయకురాలు జ్యోతి, బోరబండ



డివిజన్ గ్రేటర్ హైదరాబాద్ బిజెపి నాయకులు శివ శంకర్, కుమార్, నిర్మల, లక్ష్మణ్ గౌడ్, వెంకటేశ్వర్లు, యాదగిరి, శ్రీనివాస్, రామకృష్ణ, పాండురంగారెడ్డి తదితర నాయకులు పెద్ద మొత్తంలో హాజరయ్యారు.

# ఉపాధిహామీలో పూడికతీత పనులు వద్దు

ఈ ఆర్థిక సంవత్సరానికి గాను ఉపాధి హామీ పథకం ద్వారా ఇచ్చిన పని దినాల లక్ష్యాన్ని పూర్తి చేసే దిశగా సంబంధిత అధికారులు కసరత్తు చేస్తున్నారు. వచ్చే మార్చి నెలాఖరు లోగా కూలీలకు ఇంకా 2 లక్షల 56 వేల పని దినాలను కల్పించాల్సి ఉంది. చెరువులు, కుంటల్లో, కాలువల్లో పూడికతీత పనులు గాకుండా రైతులకు ఉపయోగపడే పనులపై దృష్టి సారించాలని ఉన్నతాధికారులు జిల్లా అధికారులను ఆదేశించారు. పూడికతీత పనుల వల్ల పెద్దగా ఉపయోగం లేదని, యేటా పూడికతీత పనులు చేపడుతున్నా మళ్లీ మళ్లీ అవే పనులు చేయడం వల్ల ఇతరత్రా పనులు ముందుకు సాగడం లేదని ఉన్నతాధికారులు అభిప్రాయ పడుతున్నారు. ఇటీవల పంచాయతీ రాజ్ శాఖాధికారులు జిల్లా అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు చేశారు.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**తెలంగాణ ముచ్చట్లు :** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, ఘాట్ కేసర్ మున్సిపల్ పరిధిలో శనివారం (15.02.25) ఘట్కేసర్ ఏఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం మధ్యాహ్నం1600 నుండి 1630 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, బాలాజీ నగర్. పోచారం మున్సిపల్ పరిధిలో శనివారం (15.02.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం మధ్యాహ్నం1200 నుండి 1400 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, మహాలక్ష్మి కాలనీ, సురేందర్ రెడ్డి కాలనీ, సప్తగిరి కాలనీ 2, బాబా నగర్, గణేష్ నగర్. మరియు మధ్యాహ్నం1400 నుండి 1430 వరకు విద్యుత్ అంతరయ ప్రాంతాలు, అన్నోజిగూడ విలేజ్, ఎల్ ఐ జి, ఎస్ ఎల్ ఎన్ ఎస్ కాలనీ, ఇందిరానగర్, సాయి నగర్, వెంకట సాయి నగర్, సత్య సాయి హౌసింగ్ కాలనీ, జయపురి కాలనీ, అన్నోజిగూడ ఓల్డ్ విలేజ్, మరియు మధ్యాహ్నం1500 నుండి 1530 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, వెంకటాద్రి టౌన్షిప్, చౌదరిగుడా, విజయపురి కాలనీ, శివాజీ నగర్, ఓయూ కాలనీ, ఏకశిల నగర్, సుప్రభాత్ టౌన్షిప్, సిద్ధార్థ కాలనీ, రిజిస్ట్రేషన్ ఆఫీస్. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU TELTEL12273
తెలుగు దిన పత్రిక
శనివారం 15-02- 2024


# గిరి బిడ్డల భవిష్యత్తుకై కెరీర్ గైడెన్స్ కు శ్రీకారం

- రంగంలోకి పీవో రాహుల్
- విద్యా సంస్థల్లో మాస్టర్ ప్లాన్
- విద్య,ఉద్యోగ సమాచారంపై ఫ్లెక్సీలు
- పీవో చర్యలతో సత్ఫలితాలు




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :** గిరిజన విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న గిరి బిడ్డల ఉన్నతికై భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. రాహుల్ ఐఏఎస్ తనదైన శైలిలో మాస్టర్ ప్లాన్ రూపొందించి అమలు చేస్తున్నారు. విద్యా ప్రమాణాలపై ఇప్పటికే పుస్తకాల రూపకల్పన, టీచర్లకు ప్రత్యేక శిక్షణ తరగతులు, మాతృభాషపై పట్టు కోసం రకరకాల సమాలోచనలు జరిపి సత్ఫలితాలను సాధించిన ఐటీడీఏ పీవో బి.రాహుల్ గిరిజన విద్యా సంస్థల్లో మరో నూతన ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేస్తున్న గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు ఉద్యోగ,ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవటంలో వైఫల్యం చెందుతున్నారని భావించిన పిఓ వారికి కెరీర్ గైడెన్స్ పై అవగాహన ఇచ్చే కార్యక్రమానికి పూనుకున్నారు. టెన్త్,ఇంటర్,డిగ్రీ తర్వాత ఏ ఏ కోర్సులు చదవవచ్చు, వాటి వల్ల ప్రయోజనం ఏమిటి, ఉద్యోగ, ఉపాధి సౌకర్యాలపై సమాచారం తో కూడిన ఫ్లెక్సీలను గిరిజన విద్యా సంస్థల్లో పెట్టి గిరి బిడ్డలకు కెరీర్ గైడెన్స్ పై పూర్తి సమాచారం అందించే ప్రయత్నానికి పిఓ నడుం బిగించారు. భద్రాచలం పట్టణంలోని ఏజీహెచ్ఎస్ బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం ఐటిడిఏ పిఓ బి.రాహుల్ ఐఏఎస్ లాంఛనంగా ప్రారంభించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు తాము ప్రభుత్వ కొలువులు ఎలా సాధించామో ఈ సందర్భంగా వారి అనుభవాలను బాల బాలికలకు ప్రత్యక్షంగా వివరించారు. విద్యార్థినిలు భవిష్యత్తులో వారు ఏ ఉద్యోగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో వారి మాటల్లో అధికారులకు తెలియజేశారు. కొందరు విద్యార్థులు కలెక్టర్ ఉద్యోగం చేస్తానని తెలుపగా ఐఏఎస్ ఐపీఎస్ ఉద్యోగం సాధించడానికి ఎటువంటి సాధన చేయాలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి



రాహుల్ విపులంగా విద్యార్థినులకు వివరించారు

**గిరి బిడ్డలు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి ఐటీడీఏ పీవో రాహుల్**

గిరిజన విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న బాలబాలికలు తమ తమ కోర్సులను విజయవంతంగా పూర్తి చేసి, తదుపరి కోర్సులు ఏమి చదివితే ఎటువంటి ప్రయోజనం ఉంటుందన్న ఆలోచనకు రావాలని, అందుకు తగ్గ ఎంపిక చేసుకొని విద్యలో రాణించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలని ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి.రాహుల్ ఐఏఎస్ పిలుపునిచ్చారు. కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రతి గిరిజన పాఠశాల, కళాశాలలో విద్య,ఉద్యోగ సమాచారం కోసం ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో పూర్తి సమాచారం ఉంటుందని ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని దీన్ని విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా విద్యా సంస్థల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యా సంస్థల్లో పని చేస్తున్న టీచర్లు, లెక్చరర్లు, ప్రిన్సిపాల్ బాలబాలికల్లో అంతరంగతంగా దాగివున్న టాలెంట్ ను గుర్తించి వారిలో విద్యా ప్రమాణాలు మరింత పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా తర్ఫీదు ఇవ్వాలని కోరారు. పరీక్షలలో ఉత్తీర్ణులు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, తదుపరి కోర్సులపై వారికి పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. ఇందులో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని వెల్లడించారు. తల్లిదండ్రులకు సరైన అవగాహన లేకున్నా.. టీచర్లు బాల బాలికల విద్యా ప్రమాణాలను బట్టి సరైన అంచనా వేసి వారికి చక్కని సూచనలు చేయాలని కోరారు. టీచర్లు, లెక్చరర్లు సమయపాలన పాటించాలని, స్టడీ అవర్స్ కచ్చితంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కోరారు. వివిధ మండలాల్లో పనిచేస్తున్న తహసిల్దార్లు, స్పెషల్ ఆఫీసర్లు గిరిజన విద్యా సంస్థలను సందర్శించి పిల్లలకు కెరీర్ గైడెన్స్ పై మరింత అవగాహన కల్పించే ప్రయత్నం చేయాలని సూచించారు. ఫిబ్రవరి 23న ప్రతిభ ప్రోత్సాహక పరీక్ష నిర్వహిస్తున్నట్లు పిఓ తెలిపారు. ప్రతి స్కూల్ నుంచి అయిదుగురు పిల్లలను ఎంపిక చేసి ఈ ప్రతిభ ప్రోత్సాహక పరీక్షకు పంపించాలని కోరారు. పదోతరగతి, ఇంటర్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో గిరిజన విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు అంకితభావంతో విధులు నిర్వహించాలని తద్వారా ఉత్తీర్ణత శాతం పెంచాలని పిఓ సూచించారు. ప్రతి మండలంలో తాసిల్దార్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు పాల్గొనేలా బాల బాలికలను సమీకరించి కెరీర్ గైడెన్స్ ను విజయవంతంగా నిర్వహించాలని పిఓ సూచించారు. వివిధ ఉద్యోగులచే వారు ఎలా ఉద్యోగం సంపాదించారు...? దానివల్ల కలిగిన ప్రయోజనం పిల్లలకు అర్థమయ్యేలా మోటివేషన్ క్లాసులు ఇవ్వాలని సూచించారు ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫే ర్ అధికారినిలు మణెమ్మ, విజయలక్ష్మి, ఆర్ సి ఓ గురుకులం నాగార్జున రావు, ఏసీఎంవో రమణయ్య, ఐటీడీఏ స్పెషల్ ఆఫీసర్లు, ఏ టి డి వో లు వివిధ శాఖల నుండి వచ్చిన అధికారులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందుల్లేకుండా చూడాలి

**గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** ఇల్లందు మండలం రొంపేడు గ్రామం గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీలతో ముచ్చటిస్తూ వారికి అందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను తనిఖీ చేసి సమస్యలను అడిగి స్వయంగా రాసుకున్నారు. ఈ తనిఖీలు భాగంగా తరగతి గదిలో విద్యార్థినీలతో మమేకమై విద్యార్థులు ఎలా చదువుతున్నారు? టీచర్లు పాఠాలు ఎలా చెపుతున్నారు? పాఠ్యాంశాల బోధన పట్ల అవగాహన కలుగుతుందా?మీరు ఎంచుకున్న లక్ష్యాలు ఏమిటి? మోనూ ఎలా ఉంది?అని తదితర విషయాలపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థినిలు చదువుపై శ్రద్ధ చూపి ఉన్నత శిఖరాలను అవరోధించాలని, వసతి గృహంలో కానీ పాఠశాలలో కానీ ఏదైనా సమస్యలుంటే తమ దృష్టికి తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని ఆహారం వన్డే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలన్నారు.స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీకు వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు. వసతి గృహాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు నిత్యం గమనిస్తూ ఉండాలని ఆదేశించారు. విద్యార్థులు సౌకర్యవంతంగా చదువుకోవటానికి అన్ని సదుపాయాలు కల్పించాలని, దానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారుల ను ఆదేశించారు.

ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఇల్లందు తాసిల్దార్ రవికుమార్, హాస్టల్ వార్డెన్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఆర్ఎస్ఎస్ - బిజెపి ఫాసిస్టు మతోన్మాద విధానాలను వ్యతిరేకించండి

## ఫిబ్రవరి 28న ఢిల్లీ లో జరిగే సదస్సు ను జయప్రదం చేయండి.

### కొత్తపల్లి శివకుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి



**తెలంగాణ ముచ్చట్లు :** దేశంలో రోజురోజుకు నిరుద్యోగం ఆకలి దారిద్రం పెరుగుతుంటే,వాటిని నిర్మూలించాల్సినటువంటి కేంద్ర ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ అండదండలతో ఫాసిస్టు విధానాలను కొనసాగిస్తుందని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ఆరోపించారు. ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని లెనిన్ నగర్ లో ఈనెల 28న ఢిల్లీలో జరిగే సదస్సును జయప్రదం చేయాలంటూ కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు నిరుద్యోగం ఆకలి దారిద్యం పెరిగిపోతుందని, ఈ విధానం ప్రజలను చాలా ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. సబ్కా సాత్, సబ్కా వికాస్ అనే తీయటి నినాదంతో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కా సాత్, కార్పొరేట్ కా వికాస్ పద్ధతుల్ని అవలంబిస్తుందని అన్నారు.తేనె లాంటి తీయని పలుకులు పలుకుతూ పీడిత ప్రజా గొంతుకలను కోయటంలో మోడీ ప్రభుత్వం ఆరి తేరిందని అన్నారు. బిజెపి పదేళ్ల పాలనలో పీడిత ప్రజా సమస్యలు పదిరెట్లు పెరిగాయని, అదే సందర్భంలో పెద్దపెద్ద కార్పొరేట్ల కంపెనీల ఆదాయం 15 శాతానికి పైగా పెరిగిందని ఆయన తెలియజేశారు. అన్ని వస్తువులపై పన్నులు వేస్తూ, రోజువారి దినసరి కూలీలను అర్థాకలితో అలమటించే విధంగా మోడీ ప్రభుత్వం విధానాలు రూపొందించింది అన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ,దేశంలో స్వేచ్ఛ స్వాతంత్రం సౌభ్రాతృత్వం, ఫెడరలిజం అభివృద్ధి కోసం ఈ నెల 28న డిల్లీలో సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్యం ఫెడరలిజం అభివృద్ధి కోరే ప్రతి ఒక్కరు ఈ సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పేర్ల నాగయ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నరసయ్య, పిఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు సూరం రేణుక, పార్టీ పట్టణ కార్యదర్శి ఎస్కె గులాం హుస్సేన్, టియుసీఐ జిల్లా నాయకులు చిత్తలూరి లింగయ్య, వీరబాబు, బచ్చలకూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద మృతులకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సంతాపం

## క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ తో మాట్లాడిన లోక్ సభ సభ్యులు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**గువ్వల గూడెం నుంచి గ్రానైట్ రాళ్ల లోడుతో ఖమ్మం వస్తున్న డీసీఎం వెనుక టైర్ల ఫ్రేమ్ భాగం విరిగి..ముదిగొండ సమీపంలో బోల్తా పడిన దుర్ఘటనలో ఖమ్మం కార్పొరేషన్ ఒకటో డివిజన్ కైకొండాయిగూడెం కు చెందిన వీరన్న, హుస్సేన్ అనే ఇద్దరు మృతి చెందిన నేపథ్యంలో.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం బాధాకరమని పేర్కొంటూ.. మృతుల కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. లి క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని సూచిస్తూ..ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటె%శీ%డెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మరియు ఆర్ఎంఓ డాక్టర్ రాంబాబు తో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఫోన్ లో మాట్లాడారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# కేటీఆర్ కు వాస్తవాలు గుర్తుకు రాలేదా?

## ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపులపై రాద్ధాంతమా?

## 15వ వార్డ్ ఇంచార్జ్ జంగం రమేష్ గౌడ్



**తెలంగాణ ముచ్చట్లు :** ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపులపై కెసిఆర్, కేటీఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారని టిడిపి ఎమ్మెల్యే తలసానిని మంత్రిగా చేసినప్పుడు కెసిఆర్ ను కేటీఆర్ ఎందుకు నిలదీయలేదని కాంగ్రెస్ పార్టీ 15వ వార్డ్ ఇంచార్జ్ జంగం రమేష్ గౌడ్ ఘాటుగా విమర్శించారు. గజ్వేల్ పట్టణంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో టిడిపి ఎమ్మెల్యేలను టిఆర్ఎస్ పార్టీలో చేర్చుకున్నప్పుడు కేటీఆర్ కు వాస్తవాలు గుర్తుకు రాలేదా? అని ఆయన ప్రశ్నించారు..2019లో 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకున్నప్పుడు ప్రజాస్వామ్యం ఎటుపోయిందో కేసీఆర్ కేటీఆర్ లు చెప్పాలన్నారు. అధికార మదంతో ప్రతిపక్ష హోదా సైతం లేకుండా అప్పటి శాసనసభాపక్ష నేత భట్టి విక్రమార్క కు అన్యాయం చేయడం ఎవరు మర్చిపోలేదని గుర్తు చేశారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానన్న కేసీఆర్ కనీసం శాసనసభలో దళితున్ని శాసనసభ పక్ష నేతగా కూడా చూడలేకపోయారని దశమెత్తారు. పార్టీ ఫిరాయింపులపై నేడు వేదాలు వల్లిస్తుండటం హాస్యాస్పదమని అన్నారు. రాజకీయాల్లో హుందాతనం ఉండాలని అన్నారు .ప్రతిపక్షం ఒక బాధ్యతాయుతంగా ఉంటేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని అలాంటి ప్రతిపక్షాలను నిర్వీర్యం చేసే విధంగా కేసీఆర్ , కేటీఆర్ లు గతంలో వ్యవహరించిన తీరును అందరూ గుర్తు చేసుకోవాలని అన్నారు. ఆనాడు ఇలాంటి క్షమించరాని పొరపాటు చేయకపోయి ఉంటే ఈరోజు కేసీఆర్ పార్టీకి కూడా ఈ గతి పట్టేది కాదని అన్నారు. రాజకీయాల్లో ఎప్పుడూ విలువలు పాటించాలని గుర్తు చేశారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అసలు ఉండకూడదని ఒక దుర్మార్గమైన బుద్ధితో ఆనాడు కేసీఆర్ టిడిపి ఎమ్మెల్యేలను తన పార్టీలో కలుపుకొని రాజకీయాల్లో దుర్మార్గమైన పద్ధతులకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. తాను చేసిన దుర్మార్గాలే నేడు వెంటాడుతుంటే ఇప్పుడు పెడబబ్బెలు పెట్టడం కేసీఆర్ కు తగదని హితవు పలికారు. మనకు ఒక న్యాయం మందికి మరో న్యాయం ఉండకూడదు అని అందరికీ ఒకే న్యాయం ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమాజంలో అధికారం ఎవరికి శాశ్వతం కాదని అధికారంలో ఉన్నప్పుడు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని ఎవరైనా ఆ ప్రజాస్వామిక చర్యలకు పాల్పడితే వారు తిరిగి వాటి ఫలితాలను భవిష్యత్తులో అనుభవించక తప్పదని జంగం రమేష్ గౌడ్ హెచ్చరించారు.

# పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన జవాన్లకు అశ్రునివాళి



**తెలంగాణ ముచ్చట్లు :**
ఈరోజు పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన జవాన్లకు జహీరాబాద్ పట్టణం లోని అమర్ జవాన్ చౌక్ వద్ద బి అర్ ఎస్ ఎస్సీ నియోజవర్గ అధ్యక్షులు బండి మోహన్ గారు %ఆ% బి అర్ ఎస్ వి నాయకులు అశ్రునివాళిలు అర్పించడం జరిగింది .....
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..
మన భారతదేశానికి వారు చేసిన విశిష్ట సేవలు మరువలేనివి అమరవీరుల శౌర్యం అత్యున్నత త్యాగం..... బలమైన సంపన్న దేశంగా మార్చేందుకు ప్రతి భారతీయుడుని ప్రేరేపిస్తుంది అని అన్నారు .
ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ వి నియోజవర్గ అధ్యక్షులు రాకేష్ ,పట్టణ అధ్యక్షులు ఓంకార్,ఫాయాజ్,అశోక్ రెడ్డి ,జగన్,దిలీప్, తదితరులు పాల్గొన్నారు......

# రాబోయే బడ్జెట్లో బస్వాపురం ప్రాజెక్టుకు రూ. 500 కోట్లు కేటాయించి వెంటనే పూర్తి చేయాలి

## నిర్వాసితులకు పూర్తి స్థాయి నష్టపరిహారం చెల్లించాలి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్





**తెలంగాణ ముచ్చట్లు :**
రాష్ట్ర ప్రభుత్వము రాబోయే బడ్జెట్లో బస్వాపురం రిజర్వాయర్ కు రూ. 500 కోట్ల కేటాయించి వెంటనే పూర్తి చేయాలని, ముంపునకు గురైన నిర్వాసితులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించి పునరావాసం కల్పించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.

శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో సిపిఎం భువనగిరి మండల కార్యదర్శివర్గ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో సాగు, త్రాగు నీటికి కీలకంగా ఉపయోగపడే బస్వాపురం రిజర్వాయర్ నిర్మాణ కాంట్రాక్టర్ కు డబ్బులు చెల్లించకపోవడంతో రిజర్వాయర్ నిర్మాణం పూర్తి కావడం లేదని రిజర్వాయర్ కు సంబంధించిన పెండింగ్ నిధులను ఈ బడ్జెట్లో నన్న కేటాయింపులు చేసి నిధులను విడుదల చేస్తే రైతాంగానికి ఉపయోగపడుతుందని, వందలాది ఎకరాలు సాగులోకి రావడం వల్ల ప్రజలలో కొనుగోలు శక్తి పెరుగుతుందని, వ్యవసాయ కూలీలకు పని దొరుకుతుందని, నిరుద్యోగ సమస్య కూడా కొంత పరిష్కారం అవుతుందని అన్నారు. రిజర్వాయర్లో ముంపునకు గురవుతున్న బి.ఎన్ తిమ్మాపురం, లప్పానాయక్ తండ, చొక్లా తండ ముంపు బాధితులకు కూడా న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వము ఎన్నికల ముందు ప్రకటించిన అన్ని సంక్షేమ పథకాల అమలుకు రాబోవు బడ్జెట్లో తగిన నిధులు కేటాయించాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పది లక్షల రూపాయలు కేటాయించాలని, కార్పొరేషన్లకు కూడా నిధులు కేటాయించి వాటి ద్వారా దళిత, గిరిజన, వెనకబడ్డ తరగతులు, మైనార్టీల సంక్షేమానికి పాటుపడాలని నర్సింహ ప్రభుత్వానికి సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండ అశోక్ , కొండమడుగు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ చరిత్రను పాఠ్యాంశాలుగా మార్చాలి

## గూగులోత్ బద్రు నాయక్

## సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు



**తెలంగాణ ముచ్చట్లు :**
పాల్వంచ. దేశంలో 15 కోట్ల బంజారాల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ యొక్క జీవిత చరిత్రను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యాంశాలుగా మార్చాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు బద్రు నాయక్ డిమాండ్ చేశారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ప్రజలను మూఢనమ్మకాల నుండి దూరం చేసి ఆయన ప్రబోధానాల ద్వారా బంజారా సమాజానికి చైతన్యపరిచి సమాజానికి దిశా నిర్దేశం చేసిన యుగపురుషుడు అని కొనియాడారు. జీవితాంతం బ్రహ్మ చర్యం పాటించిన సేవాలాల్ మహారాజ్ అహింస పాపమని. ప్రజలను చెడు వ్యాసనాలను నుంచి దూరం చేసి అజ్ఞానం అలు చీకటి నుండి జ్ఞానం యొక్క వెలుగు లోకి తెచ్చిన గొప్ప సంఘ సంస్కర్త గొప్ప ఆధ్యాత్మిక వేత యెక్క జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని డిమాండ్ చేశారు

# ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ జస్టిస్ శమీమ్ అక్తర్ రిపోర్ట్స్ దగ్ధం

**తెలంగాణ ముచ్చట్లు :** ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ,రాజ్యాంగాన్ని రక్షించుకుందాం అంటూ, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, మాల మహానాడు ల ఆధ్వర్యంలో భువనగిరిలోజస్టిస్ శమీమ్ అక్తర్ రిపోర్ట్స్ ను దగ్ధం చేశారు. శుక్రవారం భువనగిరి అంబేద్కర్ చౌరస్తాలో మాల మహానాడు, వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. షమీం అక్తర్ రిపోర్ట్స్ పత్రులను దగ్ధం చేశారు . భారత రాజ్యాంగాన్ని రక్షించాలి అంటూ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. 341 ఆర్టికల్ కు విరుద్ధంగా ఎస్సీ వర్గీక రణ చేపట్టడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. పాలకులకు చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్లు పెంచాలన్నారు.రాబోయే ఎన్నికల్లో మాలల సత్తా చూపిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను వెనుకకు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపడతామని రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం



చెప్తామని అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు కంచి మల్లయ్య ,దొంత సత్యం, అరిగే శంకర్ ,బొంతల నర్సింగరావు ,మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు రాస మల్ల సుదర్శన్ ,నిలుగొండ శివ శంకర్ ,బత్తుల బాబు ,కస్తూరి సత్యనారాయణ ,ఎడబోయిన రమేష్ ,భూతం యాదగిరి ,ఉద్యోగ సంఘ నాయకుడు గడ్డం యాదగిరి ,మాదాసు వినోద్ , సంగిశెట్టి స్వామి దాస్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన మంగ ప్రవీణ్

## జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన మంగ ప్రవీణ్




**తెలంగాణ ముచ్చట్లు :** యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ అంతర్గత ఎన్నికల్లో గత ఆగస్టు సెప్టెంబర్ నెలలో నిర్వహించిన ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా భారీ మెజార్టీతో గెలుపొందిన మంగా ప్రవీణ్ ఈరోజు గాంధీభవన్లో అధికారికంగా బాధ్యతలు చేపట్టడం జరిగింది.

# టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార జోరు

**తెలంగాణ ముచ్చట్లు :** ఉమ్మడి వరంగల్- నల్గొండ- ఖమ్మం, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా నేడు జనగామ నియోజకవర్గం లోని మద్దూరు మండల అధ్యక్షులు ఉదయ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రేబర్తి గ్రామంలోని హైస్కూల్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది.లి

మరియు నర్మెట మండల అధ్యక్షులు రంగు మురళి గారి ఆధ్వర్యంలో నర్మెట లోని హైస్కూల్ లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సౌడ రమేష్ ) బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు మరియు జనగామ అసెంబ్లీ ప్రభారి రాజమౌళి గౌడ్ గార్లు హాజరై మాట్లాడుతూ.... నిరాడంబ దారుడు, సౌమ్యుడు, ఉపాధ్యాయ సమస్యల గురించి నిరంతరం పోరాటం చేస్తున్నటువంటి వ్యక్తి బిజెపి అభ్యర్థి సరోత్తం రెడ్డి గారిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ శశిధర్ రెడ్డి గారు, రాష్ట్ర నాయకులు దేవర ఎల్లయ్య గారు, జిల్లా నాయకులు పెద్దోజు జగదీష్ గారు, నవీన్ రెడ్డి గారు, మరియు బిజెపి రాష్ట్ర మరియు జిల్లా నాయకులు మరియు మండల నాయకులు రాపాక బుచ్చి రెడ్డి గారు, అనిల్ గారు, కృష్ణమూర్తి గారు, భైరగోని ఆంజనేయులు గారు, బాలకృష్ణ గారు, ఆంజనేయులు గారు,బిజెవైయం నాయకులు సందీప్ గారు తదితరులు పాల్గొన్నారు.









# నిజమైన పేద మగ్గం కళాకారులకే త్రిఫ్ట్ ఫండ్ పథకం వర్తింప చేయాలి..



**తెలంగాణ ముచ్చట్లు :** భువనగిరి చేనేత సహకార సంఘంలో.చేనేత నేత త్రిఫ్ట్ ఫండ్ పథకం కోసం. బోనగిరి టౌన్ ఫీల్డ్ ఆఫీసర్ హరీష్ నేతకు దరఖాస్తుచేసుకుంటున్నా నేతన్నలు. ఈ సందర్భంగా బోనగిరి శ్రీనివాస్ నేత. నేత మోత వ్యవస్థాపకులు మాట్లాడుతూ నిజమైన పేద మగ్గం కళాకారులకే త్రిఫ్ట్ ఫండ్ పథకం వర్తింప చేయాలని. మాల్ సబ్సిడీలో జాప్యం జరుగుతున్నందున నేరుగా మగ్గం కారు నీకే అందజేయాలని. చేనేత సహకార సంఘాలకు త్వరగా ఎన్నికలు జరిపించాలని. మధ్య దళారీల బెడద తొలగించాలని. ప్రింటడ్ చీరలపై నిఘా విభాగం కనిపెట్టి వెంటనే వాళ్ళ అక్రమ దందాలపై ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రచ్చ ప్రభాకర్ నేత. గోపి సురేష్. పాల్గొన్నారు.

# సాక్షి విలేఖరి మల్లారెడ్డి ని పరామర్శించిన టిజెయూ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్.షానూర్ బాబా

**తెలంగాణ ముచ్చట్లు :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మాసాన్ పల్లి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు, సాక్షి విలేఖరి అట్ల.మల్లారెడ్డి తండ్రి గారైన అట్ల.సత్తి రెడ్డి ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు.విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా శుక్రవారం మల్లారెడ్డి స్వగృహానికి వెల్లి వారి తండ్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.జర్నలిస్ట్ మల్లారెడ్డి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ గుండాల మండల అధ్యక్షులు సూరారపు నరేష్, ఉపాధ్యక్షులు పొన్నగాని యాదగిరి, కోశాధికారి చిలుకూరి మోహన్, సభ్యులు అంబదాస్ తదితరులు పాల్గొన్నారు.



# కట్టమైసమ్మ ఆలయ విశ్రాంతి గది నిర్మాణం కోసం విరాళం



**తెలంగాణ ముచ్చట్లు :** మండలంలోని పాచిల్ల గ్రామ కట్టమైసమ్మ ఆలయ విశ్రాంతి గది నిర్మాణం కోసం పాచిల్లకు చెందిన అత్తి ఉషానరేష్ వర్మ రూ. 1,10,116/- విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అబివృద్ధికి తన వంతు సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అత్తి వెంకటయ్య, పందుల వెంకటయ్య, అత్తి భాస్కర్, అత్తి సత్తయ్య, ఎలగందుల వీరస్వామి, కంబాల కుమార్,దేవేందర్, శ్రీరాముల రాజు, ఉగ్గె సంతోష్, సురేష్, అత్తి శ్రీకాంత్, సిరిపురం రవి, మాదరబోయిన నర్సింహ, రాజు, మైస రమేష్ తదితరులు పాల్గొన్నారు...


# అవినీతిలో అందలం ఎక్కుతున్న భారత్

**తెలంగాణ ముచ్చట్లు :** 'కోశాగారంపై అధికారం గల వ్యక్తి అది విషమైనా తేనైన రుచి చూడకుండా ఉండలేడు కౌటిల్యుడు అభిప్రాయం." "అధికారం మానవుని అవినీతిపరునిగా మారుస్తుంది క్రోపొట్టిన్ ఫ్రెంచ్ రాజనీతివేత్త." "అధికారం లేకపోతే ఎవరైనా అద్భుతంగా ఉంటారు క్రోపొట్టిన్." "భారతదేశ రాజకీయాలు వ్యాపార రాజకీయాలు మైనర్ వీనర్." అంతర్జాతీయ సమస్త ట్రాన్స్పరెన్సీ వారు అవినీతికి సంబంధించిన ప్రతి సంవత్సరం నివేదిక ముద్రిస్తారు .100 పాయింట్లు ప్రామాణికంగా తీసుకొని అవినీతి సూచిక తయారు చేస్తారు. తక్కువ పాయింట్లు వచ్చిన దేశాలు అవినీతి తక్కువ ఉందని .అవినీతి సూచిలో ఎక్కువ పాయింట్లు వచ్చిన దేశాలు ఎక్కువ అవినీతి ఉందని. భారతదేశంలో అవినీతిని అంతం చేస్తాము" నల్లధనాన్ని వెలికి తీస్తాము" పేద ప్రజలందరికీ అకౌంట్లో 10000 జమ చేస్తాము" "ఉచితంగా అన్ని సరఫరా చేస్తాము" ఓటర్లని మభ్యపెడుతున్నటువంటి పాలకులు "అవినీతివంతమైన పాలనలో ముందు వరుసలో ఉన్నారు "అధికారంలోకి రాకముందు ప్రజలకు రాజకీయ నాయకులు కల్లిబల్లి మాటలన్నీ చెప్పి మేము" ప్రజా పాలన చేస్తాం" ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తాం "రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా సంక్షేమ పాలన అందిస్తాం" ప్రజలపై పన్నుల భారం వేయము "ప్రజా సంక్షేమమే మా ప్రధాన ధ్యేయం తమ మేనిఫెస్టోలో ఊదరగొడతారు" రాజకీయ నాయకుల మాటలు బట్టలూడదీసిన మాదిరి" ఉచితంగా అన్ని పంపిణీ చేస్తాం" ప్రజలకు లేనిపోని వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత.. అన్ని తన ఆధీనంలోకి తెచ్చుకొని .ప్రజలపై అధిక పన్నులు మోపడం జరుగుతుంది. పెట్రోల్ రేట్లు పెంచడం .బస్సు చార్జీలు పెంచడం .రోజువారి ఉపయోగించే పాల బిల్లు పెంచడం చక్కెర రేట్లు పెంచడం చివరికి రోజువారీగా ఉపయోగించే అన్ని రకాల వస్తువులపై కూడా అధిక పన్నులు వేసి కోశాగారాలు నింపుకోవడం మార్గంగా ఎంచుకున్నారు. భారతదేశంలో ఏ పని పూర్తి కావాలన్నా క్రింది స్థాయి నుండి అత్యున్నత అధికారి వరకు చేయి తడువందే ఏ పని జరగదు. భారత దేశ రాజకీయాల్లో ఉన్నంత అవినీతి ఏ రంగంలో లేదు. ఒకసారి రాజకీయ పదవి అలంకరించిన తర్వాత సర్పంచ్ నుంచి భారత ప్రధానమంత్రి వరకు అవినీతి బహటంగా జరుగుతుంది. వివిధ పన్నులు విధించి వసూలు చేసిన ప్రజాధనాన్ని లూటీ చేయడమే రాజకీయ నాయకులు వ్యాపార సాధనంగా మారిపోయింది. భారతదేశంలో ఏ పౌరుడైన ఏ వ్యక్తి అయినా రాజకీయాల్లోకి ప్రవేశించిన తర్వాత ఐదు నుంచి పది సంవత్సరాల కాలంలో వారి ఆదాయాల్లో మార్పు కనిపిస్తుంది. భారత రాజకీయాల్లో 70 శాతం మంది అవినీతికి పాల్పడి వారే చట్టసభల్లో శాసనకర్తలుగా వ్యవహరిస్తున్నారు. రాజకీయ పదవి అలంకరించిన తర్వాత రాజకీయ పాలకులు ప్రజా సంక్షేమాన్ని మర్చిపోయి తమ సొంతానికి సొంత బంధు వర్గానికి కోసం మాత్రమే సంక్షేమ శాసనాలు చేయడం జరుగుతుంది. ప్రజా సంక్షేమ పథకాలు ప్రకటించడం ఆ పథకానికి సంబంధించిన డబ్బుని వేరే వైపు మళ్ళించడం జరుగుతుంది. భారతదేశంలో అవినీతి ప్రారంభించింది రాజకీయ పాలకులు " ఒక రాజకీయ వేత్త అభిప్రాయం ప్రకారం 1960. 1970 సంవత్సరాల కాలంలో ఎవరు కూడా డబ్బులు తీసుకోవడానికి అవినీతి చేయడానికి భయపడేవారు. ప్రజా సంక్షేమ పథకాలకు కేటాయించిన నిధులు వేరే వైపు మళ్ళించి అవినీతి పథకాలే కొనసాగిస్తున్నారు .భారతదేశంలో 28రాష్ట్రాలు 9 కేంద్రపాలిత ప్రాంతాలు భారత ప్రజలందరినీ వివిధ రకాల పన్నుల రూపంలో కోశాగారాన్ని నింపి నిధులన్నీ కూడా ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు బదులు దోపిడికి పనికివచ్చే కార్యక్రమాలకు మాత్రమే నిధులు ఖర్చు చేస్తున్నారు. భారతదేశం లాంటి దేశంలో అవినీతి జరగడానికి పాలనలో పారదర్శకత లేకపోవడం .జవాబుదాతనం లేకపోవడం .భారతదేశ ప్రజలు ఎన్నికలు జరిగినప్పుడు రాజకీయ నాయకుల వద్ద డబ్బు తీసుకోవడం ఒక ఆచారంగా మారిపోయింది .ఎన్నికలు అయిపోయిన తర్వాత రాజకీయ పాలకులు ప్రజలను పట్టించుకోవడం వదిలేసి దోపిడీ పరమైన అవినీతిపరమైన విధానాలు అనుసరిస్తున్నారు. అవినీతిని ప్రోత్సహించేది రాజకీయ పాలకులు. ఒకసారి ఎమ్మెల్యే ఎంపీ ముఖ్యమంత్రి అయిన వ్యక్తులు వివిధ మార్గాల ద్వారా డబ్బులు పోగేసుకోవడం జరుగుతుంది. పోగేసుకున్న డబ్బులు జరగబోయే ఎలక్షన్లకు ఉపయోగించుకోవడానికి మార్గం. అవినీతిని ప్రోత్సహించే వారిని కఠినమైన శిక్షలు వేయాలి. 2024లో భారత్ అవినీతి సూచిలో 93 వ స్థానంలో ఉంది. 2025 అవినీతి సూచిలో భారతదేశం 96వ స్థానంలో ఉంది. ప్రపంచం మొత్తం అవినీతి సూచి 180 దేశాలను తీసుకుంటే" అతి తక్కువ అవినీతి గల దేశాలు డెన్మార్క్" పిన్ ల్యాండ్ "సింగపూర్ న్యూజిలాండ్" అతి తక్కువ అవినీతిపరమైన దేశాలు. 180 దేశాల సూచికలో ఆఫ్రికా ఖండానికి చెందిన దేశాలు ఎక్కువగా ఉన్నాయి. అందులో దక్షిణ సుడాన్ అవినీతి సూచిలో 180 వ స్థానం ఉంది. భారతదేశంలో ప్రజాస్వామ్యం ఇలాంటి అవినీతి కొనసాగితే అతి తక్కువ కాలంలో రాజకీయ నాయకులు అత్యంత ధనవంతులుగా మారిపోవడం జరుగుతుంది .ప్రభుత్వ అధికారులని అవనీతిలో ప్రధాన ముద్దాయిలు చిత్రించడం ప్రస్తుతం చూస్తున్నటువంటి విషయం. "అవినీతి అంతం కావాలంటే "మొదటగా ప్రజలు మారాలి డబ్బు తీసుకోకుండా ఓటు వేయాలి " ఏ పనైనా తన హక్కు తోటి సాధించుకోవాలి." ఎవరికి డబ్బులు చెల్లించి పనిచేయించుకోరాదు". రాజకీయ ప్రభుత్వ అధికారులు కఠిన నిర్ణయాలతో అవినీతిని నిర్మూలించాలి .ఆదర్శవంతమైన పాలన ప్రజలకు అందించాలి. ఆదర్శవంతమైన పాలనతో ప్రజాస్వామ్యం ముందుకు పోతుంది. ఇలాంటి అవినీతి భారత దేశంలో కొనసాగితే 2060 సంవత్సరం వరకు ఫ్రెంచ్ విప్లవం మాదిరి మరొక గొప్ప విప్లవం భారతదేశంలో సంభవించడానికి అవకాశం ఉందని చెప్పవచ్చు. ప్రజాస్వామ్య దేశాల్లో ముఖ్యంగా ప్రజలు ప్రతి ఐదు సంవత్సరాలకు ప్రభుత్వాలను మార్చాల్సిన అవసరం మీ భుజస్కందాలపై ఉంది .ఎంత మంచి పాలన చేసిన అని చెప్పుకునే రాజకీయ నాయకుడు అని చేతికి కచ్చితంగా అవనీతి అనే మలినం అంటి ఉంటుంది. ప్రజాస్వామ్య పరిరక్షకులు ఓటర్లు మాత్రమే. అవినీతివంతమైన రాజకీయ నాయకులని మట్టు పెట్టండి . భవిష్యత్తు ప్రజాస్వామ్య పరిరక్షకులు మీరే .ప్రస్తుత కాలంలో చాలా రాజకీయ పార్టీలకు చెందిన వ్యక్తులు తక్కువ కాలంలోనే సౌకర్యవంతమైన జీవితాలు గడపడం మనం చూస్తూనే ఉన్నాం విలాసవంతమైన భవనాలు విలాసవంతమైన కా%నన% విలాసవంతమైన ఏ స్టేట్లో సమకూర్చుకొని ".అంతెందుకు తెలంగాణ రాష్ట్రంలో మిగులు ఆదాయం ఉన్న రాష్ట్రాన్ని" అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత "2014 నుండి

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL12273
ఎడిటర్: బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# ఆగని అక్రమ అరెస్టులు

## మరోసారి ఆర్ జి టీవీ జర్నలిస్టు రాజ్ కుమార్ అక్రమ అరెస్ట్ తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



తెలంగాణ ముచ్చట్లు : ప్రజాపాలానా అంటిరి కనీసం ప్రజల గొంతు కాదు కదా ప్రజల సమస్యలు వినిపించే జర్నలిస్ట్ గొంతు కూడా ఎత్తకుండా చేయ బడితిరి, మీకు చేతనైతే జర్నలిస్ట్ లు వినిపించే సమస్యలు పరిష్కరించండి అది చేతకాక వారి గొంతు నొక్కే ప్రయత్నం చేయకండి. ప్రజా సమస్యలు తెలుసుకొని తన యుూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రభుత్వానికి, ప్రజలకి తెలియ చేయటం అతను చేసిన తప్పా, కేటీఆర్ కొడంగల్ ప్రచారంలో భాగంగా అక్కడి ప్రజల ఆవేదనను తన యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రజల్లోకి తీసుకు వెళ్లడం ఇతను చేసిన తప్పా,ఆర్ జి టీవీ రాజ్ కుమార్ బషీర్ బాగ్ సైబర్ క్రైమ్ ఆఫీస్ లో ఉన్న విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లి అక్కడి డీసీపీ క్రైమ్ అధికారులతో మాట్లాడి రాజ్ కుమార్ కి ధైర్యం చెప్పి, ఇలాంటి తప్పుడు కేసులు పెట్టి ఎందరిని జైలుకు పంపుతారు అని భేషరతుగా టీవీ రాజ్ కుమార్ ని విడుదల చేయాల ని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

# కైదమ్మకుంట చెరువు సుందరీకరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



తెలంగాణ ముచ్చట్లు : శేరిలింగంపల్లి,జ్యోతి న్యూస్ : హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు సుందరీకరణలో భాగంగా నెక్సాస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ వారి సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునరుజ్జీవనంలో భాగంగా సుందరీకరణ, పునరుద్ధరణ పనులను శుక్రవారం ఇరిగేషన్,రెవెన్యూ అధికారులతో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ కైదమ్మ కుంట చెరువులో మురుగు నీరు కలవకుండా ఇరిగేషన్ అధికారులు గతంలో యుజిడి పైప్ లైన్ చేపట్టడం జరిగింది. ఈ పైప్ లైన్ సరిగ్గా పనులు చేపట్టక నిరుపయోగంగా దేనికి పనికి రాకుండాపోవడంతో ఔట్ లెట్ లో నీరు సక్రమంగా పోవడం లేదని ఇరిగేషన్ అధికారుల పనితీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కాలనీ వాసులు ఈ సమస్య ను గాంధీ దృష్టికి తీసుకువచ్చారు. త్వరలోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు డీఈ నళిని, ఏఈ పావని, రెవిన్యూ అధికారులు సర్వేయర్ జగదీశ్వర్ మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, దాత్రినాథ్ గౌడ్, పవన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, మల్లేష్ గౌడ్,ప్రకాష్ గౌడ్, సురేష్ ,సాదిక్, ఐటీ సంస్థ ప్రతినిధులు చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్లో యువకుడు మిస్సింగ్



తెలంగాణ ముచ్చట్లు : మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో రాజేష్ (20) అరోరా కాలేజ్ బీటెక్ 3 ఇయర్ కనిపించడం లేదంటూ తండ్రి దొమ్మాట సంజీవులు బచ్చన్నపేట మండలం జనగాం జిల్లా, ధనుష్ వేణులతో కలిసి బాలాజీ నగర్ లో ఒక రూము అద్దెకు తీసుకొని కాలేజీ వెళుతుంటారు అని, 12 ఫిబ్రవరి 25 నాడు ఉదయం 9 గంటలకు తమ్ముడు తో మాట్లాడిన తర్వాత ఫోన్ స్విచ్ ఆఫ్ చేసినాడు, ఎంత వెతికినా అతని ఆచూకీ తెలియకపోవడంతో ఫిబ్రవరి 14న ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది, పోలీసులు ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఎవరికైనా ఇతని ఆచూకీ తెలిస్తే ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ కు తెలుపగలరు అని సీఐ పరశురాం తెలిపారు.

# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను విజయవంతం చేయండి

తెలంగాణ ముచ్చట్లు : ఈనెల 20న తుంగతుర్తి మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో జరిగే, సంతు సేవాలాల్ జయంతి వేడుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తుంగతుర్తి నియోజకవర్గంలోని గిరిజనులు నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు.నియోజకవర్గ సంతు సేవాలాల్ కమిటీ అధ్యక్షులుగా ఆంగోత్ సోమ్లా నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కాలు నాయక్ రాజారాం నాయక్ ప్రధాన కార్యదర్శిగా గుగులోత్ కృష్ణ నాయక్ బానోత్ శ్రీను నాయక్. కోశాధికారిగా లాకావత్ నరసింహ నాయక్. గౌరవ అధ్యక్షులు ధారావత్ జమ్లాల్ లాక్కోవత్ వెంకన్న గుగులోత్ కాల్ హీరో జి గూగుల్ శ్రీను తదితరులను ఎన్నుకున్నారు. ముఖ్యఅతిథిగా తుంగతుర్తి



శాసనసభ్యులు మందుల సామేలు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. సంతు సేవాలాల్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు అధిక సంఖ్యలో గిరిజన నాయకులు మహిళలు యువత పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఎమ్మెల్యే మందుల సామేలు సహకారంతో నాగారంలో వారాంతపు సంత పునఃప్రారంభం



తెలంగాణ ముచ్చట్లు : నాగారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఎదురుగా వారాంతపు సంతను ఎమ్మెల్యే మందుల సామేలు సహకారంతో ఘనంగా పునః ప్రారంభించినట్లు సంత వ్యవస్థాపక నిర్మాణ కమిటీ అధ్యక్షులు మంగదుడ్ల దశరథ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1992 వ సంవత్సరంలో అప్పటి కలెక్టర్ విద్యాసాగర్ నాగారం ఆర్ అండ్ బి బంగ్లా పక్కన సంత (అంగడి) ప్రారంభించారు. కానీ అనివార్య కారణాల వల్ల సంత ముందుకు సాగలేదు. కనుక ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో తుంగతుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు మందుల సామేలు సహకారంతో శుక్రవారం వారాంతపు సంతను (అంగడి )ఘనంగా పునః ప్రారంభించినట్లు తెలియజేశారు అందుకు ఎమ్మెల్యే మందుల సామేలుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సంత ప్రతి శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని అలాగే మేకలు, పశువుల సంత కూడా నిర్వహించడం జరుగుతుందని,కూరగాయలు నిత్యవసరాలు సరసమైన ధరలలో లభిస్తాయని తెలిపారు. ఈ సంత ఏర్పాటు చేయడం పట్ల గ్రామ ప్రజలు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా గ్రామానికి ఆదాయం చేకూరుతుందని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ అవకాశాన్ని నాగారం మండల ప్రజలు,చుట్టుపట్ల మండలాల ప్రజలు,పరిసర ప్రాంతాల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జాజుల వీరయ్య, చిప్పలపల్లి మల్సూర్, చిప్పలపల్లి ఉపేందర్, చిప్పలపల్లి శివ, కొమ్ము యాకస్వామి,దున్నపోతుల చంద్రశేఖర్,కన్నెబోయిన లింగమల్లు, కన్నెబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిన గచ్చిబౌలి విద్యుత్ అధికారి ఏడీఈ సతీష్

తెలంగాణ ముచ్చట్లు : విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కోసం దరఖాస్తు చేసుకున్న వినియోగదారుడి నుంచి రూ. 50 వేల లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ)కి అడ్డంగా దొరికిపోయాడు ఓ అవినీతి అధికారి. శుక్రవారం సెంట్రల్ యూనివర్సిటి బస్ డిపో సమీపంలోని గచ్చిబౌలి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు దాడులు చేసి లంచం తీసుకుంటుకున్న అధికారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం%% గోపన్‌పల్లి సాయి నగర్ హౌసింగ్ కాలనీలో అపార్ట్‌మెంట్ల నిమిత్తం ట్రాన్స్‌ఫార్మర్స్ కావాలని ఓ వినియోగదారుడు విద్యుత్ శాఖకు దరఖాస్తు చేసుకున్నాడు. అనంతరం వర్క్ కంప్లీషన్ ఆర్డర్ కాపీతో జనవరి 28న గచ్చిబౌలి ఏడిఈ కొట్టే సతీష్ చాంబర్‌కు చేరుకుంది. సదరు ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయాలంటే మొత్తం రూ. లక్ష లంచం ఇవ్వాలంటూ సతీష్ సదరు వినియోగదారుడి నుంచి లంచం డిమాండ్ చేశారు. దీంతో ఫిబ్రవరి 6వ తేదీన రెండు ట్రాన్స్‌ఫార్మర్లకు కలిపి రూ. 75000 ఇచ్చేందుకు ఒప్పందం



కుదుర్చుకున్నాడు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 7వ తేదీన అడ్వాన్స్ రూపంలో రూ. 25000 ఏడీఈ సతీష్‌కు చెల్లించాడు. మిగతా రూ. 50 వేలు చెల్లించేందుకు శుక్రవారం మధ్యాహ్నం గచ్చిబౌలి సెంట్రల్ యూనివర్సిటీ బస్ డిపో సమీపంలోని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయానికి చేరుకున్నాడు. ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో అధికారుల బృందం కార్యాలయం వద్ద మాటు వేసింది. ఏడిఈ సతీష్ కుమార్ కాంట్రాక్టర్ నుంచి రూ. 50 వేలు లంచం తీసుకుంటుండగా అక్కడే ఉన్న ఏసీబీ అధికారులు దాడిచేసి రెడ్ హ్యాండెడ్‌గా సతీష్‌ను అదుపులోకి తీసుకున్నారు.

# కార్యకర్తకు ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్



తెలంగాణ ముచ్చట్లు : : తుంగతుర్తి మండల పరిధిలోని వెలుగు పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మల్లెపాక రాములు ప్రమాదవశాత్తు బైకునుండి పడి తలకు గాయాలై సూర్యాపేట ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రాములను శుక్రవారం తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం 20000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట తుంగతుర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య ,జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, నూతనకల్ నాగారం మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య, కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుడిపాటి వీరయ్య, షేక్ యాకుబ్, గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# రీ రిలీజ్‌లో రికార్డులు కొల్లగొడుతోన్న లవ్ స్టోరీ

సనమ్ తేరి కసమ్' సినిమా భారీ ప్రజాదరణ పొందిన తర్వాత, ఈ సినిమాకు సీక్వెల్ తీయాలనే డిమాండ్ పెరిగింది. ఈ సినిమా కథానాయకుడు హర్షవర్ధన్ రాణే కూడా ఈ విషయంలో గట్టిగా ఉన్నాడు. మొత్తం మీద, తొమ్మిది సంవత్సరాల తర్వాత కూడా, ఒక మంచి సినిమాకు తగిన గౌరవం, ప్రశంసలు, న్యాయం లభించినందుకు సినీ ప్రేమికులు సంతోషంగా ఉన్నారు.మొదట విడుదలైనప్పుడు సూపర్ హిట్ అయిన సినిమాలు రిరిలీజైనప్పుడు భారీ కలెక్షన్లు సాధించడం సర్వసాధారణం. అయితే మొదట విడుదలైనప్పుడు ఫ్లాప్ అయి, తొమ్మిది సంవత్సరాల తర్వాత తిరిగి విడుదలైనప్పుడు బ్లాక్ బస్టర్లుగా మారిన సినిమాల సంఖ్య చాలా అరుదు. అలాంటి ఒక ప్రత్యేక రికార్డును హిందీ చిత్రం 'సనమ్ తేరీ కసమ్' నెలకొల్పింది. 2016లో విడుదలైన 'సనమ్ తేరి కసమ్' సినిమా అప్పట్లో ఫ్లాప్‌గా నిలిచింది. కానీ ఇప్పుడు ఈ సినిమా బ్లాక్ బస్టర్. తెలుగు నటుడు హర్షవర్ధన్ రాణే , మార్వా హెుకేన్ ప్రధాన పాత్రల్లో నటించిన 'సనమ్ తేరి కసమ్' చిత్రం 2016లో దాదాపు 20 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కింది. అయితే అప్పట్లో ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కేవలం 9 కోట్లు మాత్రమే రాబట్టింది. కొంతమంది స్టార్ నటుల చిత్రాల ప్రభావం వల్ల ఆ సినిమా బాక్సాఫీస్ రేసులో వెనుకబడిపోయింది. కానీ ఆ తర్వాత, టీవీలు, పైరేటెడ్ కాపీల ద్వారా, ఆ సినిమా లక్షలాది మందికి చేరువైపోయింది. కల్ట్ క్లాసిక్ లవ్ స్టోరీగా, బాలీవుడ్‌లోని అత్యుత్తమ ప్రేమకథలలో ఒకటిగా ప్రశంసలు పొందింది.



సనమ్ తేరి కసమ్' సినిమా ఏడు రోజుల క్రితం తిరిగి విడుదలై బ్లాక్ బస్టర్ అయింది. తొమ్మిది సంవత్సరాల తర్వాత పరిమిత థియేటర్లలో తిరిగి విడుదలైన ఈ చిత్రం బ్లాక్‌బస్టర్‌గా నిలిచి కేవలం ఏడు రోజుల్లోనే రూ. 30 కోట్ల భారీ వసూళ్లను సాధించింది. ఈ సినిమా ఇటీవల హిందీలో తిరిగి విడుదలైన అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల జాబితాలో చేరింది. షారుఖ్-సల్మాన్ ఖాన్ ల ఇటీవల తిరిగి విడుదలైన 'కరణ్ అర్జున్' కూడా అంత పెద్ద మొత్తాన్ని సంపాదించలేదు.






# సంచలనం కామెంట్స్ చేసిన స్మృతి మందాన

విమెన్స్ ప్రీమియర్ లీగ్ (%బొూ%) 2025 ఈ రోజు తెరలేవనుంది. డిఫెండింగ్ ఛాంపియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%) తమ తొలి మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్‌తో తలపడనుంది. గత సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ (%ఙజ%) పై విజయం సాధించి తొలిసారిగా టైటిల్ గెలుచుకున్న %=జదీ%, ఈసారి వరుసగా రెండో కప్పును ఎత్తేందుకు సన్నద్ధమవుతోంది. ఈ సందర్భంగా కెప్టెన్ స్మృతి మంధాన తన అభిమానుల గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు.స్మృతి మంధాన మాట్లాడుతూ, ఇతర జట్లతో పోలిస్తే %=జదీ% అభిమానులు తమ జట్టును ఎంతగానో ఆదరించడం, అదే సమయంలో విమర్శించడం ఎక్కువగా ఉంటుందని అభిప్రాయపడ్డారు."మేము ప్రధానంగా మా ఆటపై దృష్టి పెడతాము. మంచి క్రికెట్ ఆడేందుకు కృషి చేస్తాము. ఎందుకంటే %=జదీ%కి ఇతర జట్ల కంటే ఎక్కువగా అభిమానం, విమర్శలు ఉంటాయి. కాబట్టి ఒక సమూహంగా కలిసి ఉండటం చాలా ముఖ్యం," అని మంధాన అన్నారు. పై అభిమానుల నిబద్ధత గురించి మాట్లాడిన ఆమె, "ప్రతి చోటా %=జదీ% నినాదాలు వినిపించడం నిజంగా గొప్ప అనుభూతి. ఇది చాలా పెద్ద సానుకూల అంశం," అని తెలిపారు.గాయాల ప్రభావంపై మంధాన స్పందనఈ సీజన్ ప్రారంభానికి ముందు, జట్టులో కొన్ని గాయాల సమస్యలు తలెత్తాయి. అయితే ప్రస్తుత జట్టుపై మంధాన విశ్వాసం వ్యక్తం చేశారు. గాయాలు జట్టుపై ప్రభావం చూపినప్పటికీ, తన జట్టు సమతుల్యంగా ఉంది అని వేలంలో మాకు మంచి ఆటగాళ్లు దొరికారు. యువ ఆటగాళ్లు, దేశీయ క్రికెట్లో రాణించిన ఆటగాళు ్ల, విదేశీ ఆటగాళ్లతో సమతుల్యంగా ఉన్నా అని, గాయపడిన ఆటగాళ్ల కోసం ఆడాలని భావిస్తున్నాము అని విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. సీజన్‌కు ముందు, %=జదీ% పురుషుల జట్టు మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ మహిళల జట్టుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. "గత సంవత్సరం మీరు చేసినది అద్భుతం. అదే ఉత్సాహాన్ని కొనసాగించాలని ఆశిస్తున్నాను. టైటిల్ గెలిచిన ఒత్తిడిని పక్కన పెట్టి, మీ ఆటను ఆస్వాదించండి. భారతదేశం అంతటా ఉన్న అభిమానుల మద్దతును ఆస్వాదించండి. మీ అందరికీ రాబోయే సీజన్ కోసం శుభాకాంక్షలు," అని కోహ్లీ అన్నారు.




# ప్రతి రోజూ పల్లీ చట్నీ తింటున్నారా..? అయితే ఇది మీకోసమే..!

పల్లీ చట్నీ రుచికి బాగుంటుంది. కానీ ఇది కొందరికి మంచిది కాదు. ఎందుకంటే కొంతమందికి పల్లీల వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. పల్లీలు కొందరికి అలర్జీ కారకాలుగా పనిచేస్తాయి. మరికొందరికి జీర్ణ సంబంధిత సమస్యలను కలిగిస్తాయి. అందుకే కొంతమంది పల్లీ చట్నీని తినకూడదు. ఎవరెవరు పల్లీ చట్నీ తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.పప్పుల అలర్జీ పప్పుల పట్ల అలర్జీ ఉన్నవారు పల్లీ చట్నీ తినకూడదు. పల్లీలు కూడా పప్పుల జాతికి చెందినవే. కాబట్టి పప్పుల అలర్జీ ఉన్నవారికి పల్లీలు కూడా అలర్జీని కలిగిస్తాయి. వారికి దురద, దద్దుర్లు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు వస్తాయి. ఒకవేళ తింటే, అలర్జీ మరింత ఎక్కువ అవుతుంది.



కొందరికి ప్రాణాపాయ స్థితికి తీసుకొస్తుంది. కాబట్టి పప్పుల అలర్జీ ఉన్నవారు పల్లీ చట్నీకి దూరంగా ఉండాలి. గ్యాస్ట్రిక్ సమస్యలుగ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారు కూడా పల్లీ చట్నీ తినడం మానేయడం మంచిది. పల్లీలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారికి ఇది మరింత ఇబ్బందిని కలిగిస్తుంది. కడుపులో మంట, నొప్పి, ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి.పేగు సంబంధిత సమస్యలుపేగు సంబంధిత సమస్యలు ఉన్నవారు కూడా పల్లీ చట్నీని ఎక్కువగా తినకూడదని వైద్యులు చెబుతున్నారు. పల్లీలు పేగులలో కూడా సమస్యలను కలిగిస్తాయి. పేగు పూత, మలబద్ధకం వంటి సమస్యలు ఉన్నవారు పల్లీ చట్నీ తినకూడదు. ఒకవేళ తింటే వారి సమస్యలు మరింత తీవ్రమవుతాయి. పల్లీ చట్నీ రుచికరమైనది, పోషకమైనది అయినప్పటికీ ప్రతి ఒక్కరికీ ఇది మంచిది కాదు. పైన పేర్కొన్న ఆరోగ్య సమస్యలు ఉన్నవారు పల్లీ చట్నీ తినకూడదు. ఒకవేళ తినాలనిపిస్తే డాక్టర్ సలహా మేరకు కొద్దిగా మాత్రమే తినాలి. ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Sri Arun Offcet Press. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu, Mail I d: telanganamuchatlu@gmail.com.